క్లుప్తంగా

హక్కు పత్రాలు ఇవ్వాలి

వెంకటాపురం(కె): నేతకాని కులస్తులు సాగు చేసుకుంటున్న భూములకు ప్రభుత్వం హక్కు పత్రాలు ఇవ్వాలని తహసీల్దార్ సృజన్ కుమార్‌కు నేతకాని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జాడి ఈశ్వర్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంత నేతకాని కులస్తులకు గిరిజనులతో సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. నేతకాని కులస్తుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన బాట పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మయ్య, లక్ష్మన్, రాజు, రవి ఉన్నారు.

ఆర్థిక సాయం



కన్నాయిగూడెం: మండల పరిధిలోని గుర్రేవులకు చెందిన వాసంపెల్లి ఏసుబాబు రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయాలపాలయ్యాడు. దీంతో మండలంలోని ముప్పనపల్లి సహాయ నిధి గ్రూపు సభ్యులు బాధితుడుకి ఇంటికి వెళ్లి రూ.10 వేల నగదును సోమవారం అందజేశారు. గ్రుపు సభ్యుడు అబ్బు సతీష్, చింతకుంట్ల వెంకటయ్య, సుమన్, సత్యనారాయణ, అబ్బు వంశీ, అంజయ్య, చిట్టిబాబు, అశోక్, తిప్పనపల్లి ప్రశాంత్, కిర్, చిట్టెం శీనువనపర్తి రమేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

'గ్రామ పెద్దలు అవమానిస్తున్నారు'



వెంకటాపురం(కె) : తమను గ్రామంలో ఏ శుభ కార్యాలకు, అశుభకార్యాలకు రానివ్వకుండా గ్రామ పెద్దలు అవమానిస్తున్నారని మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన బొగ్గుల సమ్మయ్య, ఉయిక సుబ్బయ్య,శ్యామల పాపయ్య, ఉయిక గోపి, శ్యామల వెంకటేశ్వర్లు వాపోయారు. ఈమేరకు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఫిర్యాదు చూపిస్తూ వారు మాట్లాడారు. మూడు సంవత్సరాల కిందట భూ వివాదంలో గ్రామస్తుల తరఫున మాట్లాడలేదని తమను అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎదైన ఫంక్షన్‌కు వెళ్లినా తమపై గొడవ పెడుతున్నారని ఈ విషయంపై విచారణ చేసి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

శంకుస్థాపన



వాజేడు: మండల పరిధిలోని పాయబాటలు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ శ్యామల శారద, జెడ్పీటీసీ తల్లడి పుష్పలత సోమవారం శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ నుంచి వచ్చిన నిధులతో ఈ రహదారిని నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. రూ.4 లక్షలతో సీసీ రోడ్డు పనులను త్వరలోనే చేపట్టి పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దూలాపురం సర్పంచ్ సాంబయ్య, ఉప సర్పంచ్ సునీల్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు గ్రామ పంచాయతీలో ఉన్న ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీపీఎం మొరుమూరు జోన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎస్సీ కాలనీలో అంతర్గత రహదారులు లేవని తాగునీరు కొంత కాలంగా అందడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. అధికారులు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో దామోదర్, నాగరాజు, యశోద ఉన్నారు.

వరద బాధితులకు చేయూత



పంపిణీ చేసిన సరుకులతో వరద బాధితులు, సంస్థ ప్రతినిధులు, నాయకులు

ఎస్ఎస్ తాడ్వాయి: ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా కోయలగూడెం మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన లివింగ్ స్యాక్రిఫైస్ మినిస్టరీస్ (ఎల్ఎస్ఎం) స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వరద బాధితులకు సోమవారం చేయూతనందించారు. మండలంలోని జలగలంచ, మొండ్యాలతోగు, దేవునిగుట్ట, కామారం, కొండపర్తి గొత్తికోయ గూడెంలోని కుటుంబాలతో పాటు కొండపర్తి గ్రామంలోని బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులను స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎం.దేవసాయం మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు సంస్థ ద్వారా 300 కుటుంబాలకు గాను ఒక్కో కుటుంబానికి రూ.4,500ల విలువ గల సరుకుల కిట్ పంపిణీ చేశామన్నారు. సుమారు రూ.13 లక్షల విలువైన సరుకులను వారికి సాయంగా అందించామన్నారు. బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యే సీతక్క పిలుపు మేరకు సంస్థ ద్వారా సాయం అందించామన్నారు. సంస్థ ట్రెజరర్ ప్రేమకుమారి, సభ్యులు రాంబాబు, డేవిడ్ రాజు, సోమేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, సర్పంచులు ఇర్ప సునిల్, రేగ కళ్యాణి, జిల్లా నాయకుడు లచ్చుపటేల్, పీఏసీఎస్ డైరెక్టర్ సిద్దిరెడ్డి తదితరులు ఉన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఏటూరునాగారం: మాట్లాడుతున్న నాగజ్యోతి

ఏటూరునాగారం: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి సూచించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పజల్లోకి తిసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ, మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, రైతు సమన్వయసమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, కావిరి పద్మ, చిన్ని కృష్ణ, రామయ్య, ఖాజాపాషా, తుమ్మ మల్లారెడ్డి, కూనూరు మహేష్, రంజిత్ పాల్గొన్నారు.

సౌకర్యాలు మెరుగుపడాలి

ములుగు: జిల్లా కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు మెరుగుపడాలని, ప్రజలు వరంగల్, హనమకొండ ప్రాంతాలకు పోకుండా వ్యాపారులు అన్ని రకాల వస్తువులను అందుబాటులో ఉంచాలని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మండలంలోని పత్తిపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వరీ భద్రఖాళీ శారీ సెంటర్‌ను ఏర్పాటు చేయగా నాగజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సానికొమ్ము రమేశ్‌రెడ్డి, దూడబోయిన శ్రీను, మొండయ్య, శంకర్, వాంకుడోత్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారిణి సుమలత

ఏటూరునాగారం: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని రొయ్యూర్ వైద్యాధికారిణి సుమలత అన్నారు. సోమవారం మండలంలోని అల్లంవారిఘణపురం అంగన్‌వాడీ కేంద్రంలో న్యూట్రిషన్‌పై అవగాహన సదస్సు, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోషకాహార లోపం ఉన్న పిల్లలకి బాలామృతం ప్లెస్ ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్‌కు సూచించారు. గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న న్యూట్రిషన్ కిట్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీచర్ గంగమ్మ, ఆయా పాల్గొన్నారు.

బీజేపీ ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్



ఏటూరునాగారం: భారతీయ జనతా పార్టీ మండల మండల ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన గాడిచర్ల రాజశేఖర్ నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, మండల అధ్యక్షుడు గండేపల్లి సత్యం చేతుల మీదుగా సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జనార్ధన్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జినుకుల కృష్ణాకర్ రావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు కావిరి సంతోష్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు, మండల ప్రధాన కార్యదర్శి హరిబాబు, మండల ఉపాధ్యక్షుడు కర్నె సంపత్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎలుక పెల్లి శ్రీను, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ వావిలాల జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజంలో మీడియా పాత్ర కీలకం



శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, పీఓ అంకిత్

ఏటూరునాగారం: నేటి సమాజంలో మీడియా పాత్ర కీలకమని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి బడే నాగజ్యోతి, పీఓ అంకిత్ హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. సకాలంలో సమాచారం ఇవ్వడం వల్ల వరదల సమయంలో అనేక సహాయక చర్యలు చేపట్టామన్నారు. ఐటీడీఏ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు సహకరించాలన్నారు. అలాగే జర్నలిస్టులకు గృహలక్ష్మి కింద అర్హులైన వారికి ఇళ్లు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, సీఐ రాజు, ఎస్సై కృష్ణప్రసాద్, రైతు బంధు సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, పార్టీ మండలాల అధ్యక్షుడు సునీల్‌కుమార్, రఘు, సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న, ఆత్మ చైర్మన్ రమణయ్య, ప్రవీణ్, చిన్నికృష్ణ, దేవేందర్, మల్లారెడ్డి, ఆయూబ్, బాదం ప్రవీణ్, శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్‌పాషా, ప్రధాన కార్యదర్శి అలువాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు నూక ప్రభాకర్, గౌరవ సలహాదారుడు సీహెచ్ వెంకన్న, రమేష్ ఉన్నారు.

జీఓ నం.3 అమలు చేయాలి



డీడీ పోచంకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఏటూరునాగారం: ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో జీఓ నం.3 అమలు చేయాలని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ (ఏటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మైపతి సంతోష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీ వెంటనే జీఓ నం.3పై స్పష్టత ఇవ్వాలని, తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించారు. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ విద్యాశాఖ డీడీ పోచంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. సీఆర్‌టీ టీచర్ల క్రమబద్ధీకరణ, కంటిజెంట్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. జీఓ నం.3 అమలు పోరాటానికి ఉపాధ్యాయులు, సీఆర్‌టీలు, కంటిజెంట్ ఉద్యోగులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరే జానకిరావు, జయంధారాపు, సీఆర్‌టీ నాయకులు సతీష్, రమేష్, కంటిజెంట్ వర్కర్స్ నాయకుడు ఇర్ప సారయ్య పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత



వినతిపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

వెంకటాపురం(కె): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ నల్లెట్ల సృజన్‌కుమార్‌కు మీసేవ నిర్వాహకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఉన్న ఆర్ఓఆర్, రేషన్ కార్డు ప్రింటింగ్, ఓటర్ గుర్తింపు కార్డు ప్రింటిగ్ సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. మీసేవా కేంద్రాలకు కరెంట్ బిల్లు, ఇంటర్ నెట్ బిల్లు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు చిడెం రవి కుమార్, చక్రి, అలెం నర్సింహులు, ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తు



దరఖాస్తు అందిస్తున్న భూక్య జవహర్‌నాయక్

ములుగు: బీజేపీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి వెంకటాపురం(ఎం) మండలానికి చెందిన ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్‌నాయక్ సోమవారం హైదరాబాద్‌లో ఎన్నికల నిర్వహణ కమిటీ నాయకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలను కలుపుకుపోతున్నాని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఆదివాసీ కోయ సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్ కేటాయించారని అన్నారు. గిరిజన లంబాడా వ్యక్తిగా తనకు టికెట్ కేటాయిస్తే సామాజిక వర్గం ఓట్లతో పాటు పార్టీ ఓటు బ్యాంకు, గిరిజనేతరుల ఓట్లు లాభదాయకంగా ఉంటాయని అన్నారు. దీనిపై స్పందించిన పార్టీ నాయకత్వం పరిశీలిస్తామని చెప్పినట్లు తెలిపారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



కొప్పుసూరు వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు



ధర్మవరం వద్ద తనిఖీలు చేస్తున్న పోలీసులు

వాజేడు: మండల పరిధిలో కొప్పుసూరు వద్ద వాజేడు ఎస్సై వెంకటేశ్వర్ రావు, ధర్మవరం వద్ద పేరూరు ఎస్సై రమేష్ సోమవారం సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులతో కలిసి వాహనాల తనిఖీలను ముమ్మరంగా చేశారు. వాజేడు నుంచి భద్రాచలం వెళ్లే రహదారిలో ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు అందులోని వస్తువులను నిశితంగా పరిశీలించారు. అదే విధంగా పేరూరు ఎస్సై రమేష్ పేరూరు వైపు వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని సోదాలు చేశారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): గోదావరి వరద ముంపునకు గురతున్న టేకులబోరు గ్రామస్తులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సృజన్ కుమార్‌కు సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను మాట్లాడుతూ.. గోదావరి వరదలు వచ్చిన ప్రతిసారి టేకులబోరు గ్రామం ముంపునకు గురవుతుందని అన్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. ఇప్పటికైన అధికారులు స్పందించి టేకులబోరు గ్రామస్తులకు వేరే ప్రాంతంలో ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ల నర్సింహచారి, వెంకటేశ్వర్లు, స్వప్న, తాటి చిన్ని, గంగభవాని, కంతి చంద్రకళ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

వాజేడు: గుడుంబా అమ్ముతున్న నలుగురు వ్యక్తులను తహసీల్దార్ శ్రీనివాస్ ఎదుట సోమవారం పేరూరు ఎస్సై రమేష్ బైండోవర్ చేశారు. మండల పరిధిలోని చిన్నగొల్లగుడెం గ్రామానికి చెందిన ఎస్‌కే దాదా సాహెబ్, తాటి లక్ష్మి, ఎస్‌కే సలీమ్, చంద్రుపట్ల గ్రామానికి చెమ్దిన గోగు నర్సింహరావులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. రూ 50,000ల పూచీకత్తు చేయడం జరిగిందని ఒక వేల మళ్లీ గుడుంబా విక్రయిస్తే రూ.50, వేలు జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

రెండో ఏఎన్ఎంల సమ్మె విరమణ



సమ్మె విరమిస్తున్నట్లు డీఎంహెచ్ఓకు రిపోర్ట్ చేస్తున్న రెండో ఏఎన్ఎంలు

ములుగు: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 15 నుంచి రెండో ఏఎన్ఎంలు కొనసాగిస్తున్న సమ్మెను ప్రభుత్వ సూచనల మేరకు సోమవారం తాత్కాలికంగా విరమించి డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్యకు రిపోర్ట్ చేశారు. 16 సంవత్సరాలుగా మొదటి ఏఎన్ఎంలతో సమానంగా విధులు న్విహిస్తున్న తమను రెగ్యులర్ చేయాలని, రాత పరీక్షలను రద్దు చేయాలని కోరారు. సమస్యలపై అధ్యయనానికి ఈ నెల 1న రాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య కమిటీని నియమించిందని, కమిటీ సభ్యులు తమ పట్ల సానుకూలంగా ఉండి ప్రభుత్వానికి నివేదిక అందించాలని వారు కోరారు. సమానపనికి సమాన వేతనం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అనుకూలంగా స్పందించని పక్షంలో ఆందోళనలు, మెరుపు సమ్మెకు దిగుతామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జమునా రాణి, మంజుల, సభ్యులు తిరుమల, భాగ్య, సీత, లలిత, నర్సమ్మ, రమ, సమ్మమ్మ, సులోచన, శ్రీలత, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలికంగా వాయిదా..

ములుగు రూరల్: రెండో ఏఎన్ఎంల సమస్యలపై ప్రభుత్వం వేసిన కమిటీ సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతుందని తెలుపడంతోనే సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఏఐటీయూసీ నాయకుడు రవీందర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం సమ్మె శిబిరంలో ఏఎన్ఎంలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ రెండో ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించని పక్షంలో మళ్లీ సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు పాయం సరోజన, కోడి సుజాత, వజ్ర, శోభారాణి, రజిత, స్వప్న, శకుంతల, ఆదిలక్ష్మీ, మమత, వీరలక్ష్మీ, లలిత, సునీత, వెంకటమ్మ, ముత్యాల రాజు, పైడి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించడం సరికాదు



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, గ్రామస్తులు

వాజేడు: మండలంలోని కొంగాల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పెనుగోలు (గుట్టలపై ఉన్న గ్రామం) గ్రామస్తులకు అధికారులు పలు హామీలు ఇచ్చి గుట్టపై నుంచి కిందకు దింపి వారికి ఇచ్చిన హామీలను విస్మరించడం సరికాదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దావూద్ వాపోయాడు. సోమవారం పెనుగోలు కాలనీ గ్రామస్తుల సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుల ధర్నా చేసి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దావూద్ మాట్లాడుతూ.. 2007వ సంవత్సరంలో పెనుగోలు గ్రామస్తులను గుట్టలు దింపాలనే ఆలోచనతో పలు హామీలను ఇచ్చి కిందకు తీసుకువచ్చారన్నారు. గుట్టలు దిగి వచ్చాక వారిని పట్టించుకున్న నాథుడే లేకుండా పోయారన్నారు. పక్కా ఇళ్లు, భూమి ఇవ్వడంతో పాటు అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా స్థాయి అధికారులు అప్పుడు హామీలు ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదన్నారు. సారవంతమైన పంట భూములను వదులుకుని వచ్చి ఇక్కడ కూలి పనులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణా వచ్చిన తర్వాత కూడా వారి తలరాతలు మారుతాయను కుంటే ఆదివాసీలను పట్టించుకోవడమే లేదని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవయ్య, దామోదర్, సౌమ్య, రాజేష్, సారమ్మ, రమణ, రాంబాబు, జానకమ్మ, శ్యామల రాంబాబు, శంఖర్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి



ఏటూరునాగారం: మాట్లాడుతున్న పీరయ్య

ఏటూరునాగారం: రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మెస్పీ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేపడుతామని ప్రకటించిందని అన్నారు. అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న వర్గీకరణ చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు ఏక్ శంకర్, జన్ను రవి, నెమలి నరసయ్య దాసోజు చంద్రమౌళి, వావిలాల స్వామి, వావిలాల సాంబశివరావు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఏబీసీడీ వర్గీకరణ చేయాలని ఎమ్మెస్పీ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టే వరకూ ఉద్యమిస్తామన్నారు.